TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 02 సంచిక : 343 మంగళవారం 04 - 03 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6 /-

## ఐలాపూర్ ఎస్సి హాస్టల్ అభివృద్ధికి రూ.2.45 కోట్ల నిధుల మంజూరు



**జనం వెలుగు, నందిపేట్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐలాపూర్ గ్రామంలోని SC హాస్టల్ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 2.45 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉన్నదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి ద్వారా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందించి 15 రోజుల్లోనే హాస్టల్ పరిశీలనకు వచ్చి, తదనంతరం ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా, హాస్టల్ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తామన్నారు.

## ప్రజావాణికి 62 ఫిర్యాదులు



**జనం వెలుగు, నిజామాబాద్, మార్చి 03:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువ..

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు



**జనం వెలుగు, వాషింగ్టన్ మార్చి 3:** రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు ఎక్కువని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. “మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పనిలేదు. మనదేశం లోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టి సారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు” అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో కేవలం 8326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు.జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశం లోకి మూడు లక్షల మంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్టు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్ట విరుద్ధంగా దేశం లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పు పట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి.అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది. ట్రంప్ అధికారం లోకి వచ్చిన మొదటివారంలో 7287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్టు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని, కేవలం 65 శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

# ఇరిగేషన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

### బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి జివి నరసింహారెడ్డి



**జనం వెలుగు, ఆర్మూర్:–** పెర్కిట్, కొటార్మూర్ ప్రాంతంలోని ఇరిగేషన్ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆర్మూర్ మున్సిపల్ అక్ర మాలపై సిఎంఓ ఫిర్యాదు చేసిన పలితం శూన్యమని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి జివి నరసింహారెడ్డి విమర్శించాడు. ఆర్మూర్ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. ఆర్మూర్ మున్సిపల్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని సిఎంఓ నుండి అడిషనల్ కలెక్టర్ అంకిత్ కు, వచ్చిన ఆదేశాల మేరకు కేవలం 144 ఇంటి నంబర్లను రద్దు చేశామని నివేదికలో పొందుపరిచినప్పటికి ఒక్క నిర్మాణాలపై ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆయన ఆరోపించాడు. మున్సిపాలిటి సంబంధించిన కాంప్లెక్స్ సముదాయాలను అద్దెకి చ్చినప్పటికి వాటిని వారు కిరాయిలకు ఇచ్చుకొని ఇంటి యజమానుల్లా కిరాయిల వసూళ్ళు చేసుకుంటు దర్జాగా ఉన్నారని ఆయన తెలిపాడు. మున్సిపాలిటికి సంబంధించిన ఆటో ట్రాలీలను రిజిస్ట్రేషన్,ఇన్సురెన్స్ లేకున్న ఆర్టీఓ అధికారులు చలాన్లను విదించాల్సి ఉన్నప్పటికీ ఆర్టీఓ ఇంత వరకు జరిమానాలు విధించిన దాఖలాలు లేవని ఆయన తెలిపాడు. పెర్కిట్ శివాలయం వెనుక ఉన్నటు వంటి 36 ఎకరాల అక్రమ వెంచర్ లో మాటు కాలువలను కబ్జా చేసి అక్రమంగా లేఔటు చేశారని ఫిర్యాదు చేస్తే దానిపై ఏలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నాడు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాల్సిన అడిషనల్ కలెక్టర్ అంకిత్ స్థానిక నాయకులకు అమ్ముడు పోయి, సిఎంఓ ఆదేశాలను బేఖాతరు చేశాడని ఆయన ఆరోపించాడు. ఐఏఎస్ అంటే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అనుకున్నాం కాని ఇండియన్ అడ్జస్ట్మెంట్ సర్వీస్ గా అంకిత్ పని చేస్తున్నారని, అడ్జెస్ట్మెంటు సర్వీస్ గా అడిషనల్ కలెక్టర్ అంకిత్ పని చేయాలని అనుకుంటే తన పదవికి రాజీనామా చేసి రాజకీయ పార్టీలో చేరి ఆయా పనులను చేసుకోవాలని ఆయన హితవు పలికాడు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రస్తుతం కాంగ్రెసు పార్టీలో ఉన్న వినయ్ రెడ్డి బిజెపిలో ధర్నాలను నిర్వహించాడని ఆయన అన్నాడు. కాంగ్రెసు పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి ఎంఎల్సి ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కొబ్బరికాయలు కొట్టడం ఏంటని, ఏ హెూదాలో వినయ్ కొబ్బరి కాయలను కొడుతున్నాడో ప్రజలకు తెలిపాల్సిన బాధ్యత వినయ్ పై ఉందని ఆయన అన్నాడు. ఏ అధికార హెూదా లేని వ్యక్తి ఇంట్లో ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న అధికారులు పని చేయడం ఏంటని ఆయన ప్రశ్నించాడు. ఒక వేళ వినయ్ రెడ్డికి దమ్ముంటే మరలి పోయిన 24 కోట్ల రూపాయలను నిధులను చెప్పించాలని ఆయన సవాల్ విసిరాడు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ నాయకుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, మాజి పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, మాజి కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, పాన్ శీను, ఆరె రాజేశ్వర్, గుగులో తు తిరుపతి నాయక్, ఖాందేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుండి ట్యాబుల ద్వారా విద్యా బోధన

### మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్

### బాల్కొండ ఉన్నత పాఠశాలకు పిఎంశ్రీ కింద డిజిటల్ ట్యాబులు మంజూరు

**జనం వెలుగు, బాల్కొండ:–** మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని బాల్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు డిజిటల్ పాఠాల బోధనకు పిఎంశ్రీ పథకం కింద 3 ట్యాబులను మంజూరి చేయడం జరిగిందని బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపాడు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా పిఎం ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పథకం కింద బాల్కొండ ఉన్నత పాఠశాలకు 25 ట్యాబులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతికను ప్రభుత్వ పాఠశాలల్లో ఉపయోగించి విద్యార్థుల చదువులను ఉన్నతంగా కొనసాగించాలని ఈ ట్యాబులను ఏర్పాటు చేస్తున్నారని ఆయన అన్నాడు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బోధనను ఎంపిక చేసిన పాఠశాలల్లో అమలు చేస్తున్నారని అలాగే ఇప్పటికే ఎంపికైన బాల్కొండ ఉన్నత పాఠశాలకు 25 ట్యాబులను అందించడం జరిగిందని ఆయన తెలిపాడు. వీటి విలువ సుమారు 5 లక్షల రూపాయల మేరకు ఉంటుందని ఆయన అన్నాడు. ఇప్పటికే బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దృశ్య బోధన



అమల వుతుందని మన ఊరు–మనబడి కింద రెండేళ్ళ క్రితం ఎంపికైన బాల్కొండ ఉన్నత పాఠశాలలకు ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానల్ ను ప్రభుత్వం సమకూర్చిందని ఆయన అన్నాడు. ఆధునిక సాంకేతికను ఉపయోగించుకొని తెరపై విద్యార్థులకు కళ్ళకు కట్టినట్టు పాఠాలను పాఠశాలలో ఉపాధ్యాయులు బోధిస్తున్నారని ఆయన తెలిపాడు. ఈ అంశాలను నేరుగా చూసుకునేలాగా సాధన చేసేలా ఉండేందుకు విద్యార్థులకు ట్యాబులను సమకూర్చారని ఆయన తెలిపాడు. 8,9,10 తరగతి విద్యార్థులకు ట్యాబుల ద్వారా పాఠాల గురించి సందేహాలను నివృత్తి చేయనున్నారని ఆయన వివరించాడు.

## తప్పులుంటే ఆధారాలతో రండి: చర్చకు సిద్ధం

### పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**జనం వెలుగు, హైదరాబాద్:–** తప్పులుంటే ఆధారాలతో రండి చర్చకు సిద్ధం పిసిసి అధ్యక్షుడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో తప్పులుంటే ఆధారాలతో రావాలని. దానిపై చర్చకు సిద్ధమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే మెట్రో రైలు పనులు ప్రారంభమయ్యాయని, మెట్రో విస్తరణ కూడా కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుందని చెప్పారు. ఏ కులానికి వ్యతిరేకంగా పనిచేయాల్సిన అవసరం కాంగ్రెస్కు లేదన్నారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే మిగిలిన పార్టీలకు ఆ సత్తాలేదని చెప్పారు.

## ఎస్ఎల్బిసి ప్రమాద ఘటన.. హైకోర్టులో విచారణ




**జనం వెలుగు, హైదరాబాద్ మార్చి 3:–** ఎస్ఎల్బిసిలో ప్రమాదం జరిగి దాదాపు పది రోజులు అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా ఘటన స్థలికి వెళ్లి సహాయకచర్యలకు పరిశీలించారు. మరోవైపు కొందరు ప్రతిపక్ష నేతలు ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే ఉన్నారు. తాజాగా ఈ ప్రమాద ఘటన హైకోర్టుకు చేసింది. ఎస్ఎల్బిసి ఘటనపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ అనే సంస్థ టన్నెల్లో చిక్కుకున్న వాళ్లని సురక్షితంగా బయటకు తీసుకురావాలి అంటూ.. ఈ పిల్ను దాఖలు చేసింది.ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా కార్మికుల ఆచూకీ తెలియకపోవడాన్ని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. అయితే దీనిపై తెలంగాణ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్(ఎజి) సుదర్శన్ రెడ్డి తమ వాదనలు వినిపించారు. ఆర్మీ, సింగరేణి రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. 24 గంటలూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలను పరిశీలిస్తుందని చెప్పి వివరాలను హైకోర్టు నమోదు చేసి.. పిల్పై విచారణను ముగించింది.

## మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయు

### ఎంఎల్సి కల్వకుంట్ల కవిత

**జనం వెలుగు, ఆర్మూర్:–** కాంగ్రెసు పార్టీ రాష్ట్ర మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని ఎడల, రేవంత్ రెడ్డి సర్కార్ పై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం సోమవారం పోస్టు కార్డు ఉద్యమాన్ని ఆమె ప్రారంభించారు. సుమారు పది వేల పోస్టు కార్డులను సిఎం రేవంత్ రెడ్డికి ఆమె పంపించారు. మహిళా దినోత్సవంలోపు మహిళలకు నెలకు 2500 రూపాయలను ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాల్సినదేనని ఆమె డిమాండ్ చేశారు. మహిళ బిల్లు కోసం కేంద్రంపై కాంగ్రెసు పార్టీ ఒత్తిడి ఎందుకు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. మహిళా బిల్లు కోసం సోనియా, ప్రియాంక



గాంధీలు పార్లమెంటులో మాట్లాడక పోతే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో డిల్లీలో ధర్నా చేయడం జరిగిందని ఆమె అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న సిఎం రేవంత్ రెడ్డి ప్రకటనకే పరిమితమైందని ఆమె అన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను 20 లక్షల రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టు కోవాలని ఆమె అన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రీ రియంబర్స్ మెంటు చేయడం లేదని దీంతో ఆడపిల్లల చదు వులకు విఘాతం కలుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని అంశాలపై దృష్టి పెట్టి ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.